అంబోతు అడుగులడుగేసుకుంట పడారి గోడదాటి బజాట్లకచ్చి నిలుసుండి పెడీల్న రంకేత్తది. ఎదురుంగ ఏదుండదు- ఉంటే కొమ్ములమీనేసుకుంటది.

అంబోతు గట్ల అడుగులడుగేసుకుంట- పక్కసూపులు సూడకుంట ఊరుదిక్కు నడుత్తది- ఊళ్లె అంబోతు ఈకొసకు జొచ్చిందంటె "అంబోతత్తందన్న ఆర్త'' ఆకొసకు సేరుకుంటది— అది బజాట్లకచ్చిందంటే బజాట్ల మనుషులు ఎక్కడోల్లక్కడ ఆగిపోవాల్సిందే- బండ్లు ఓరగ్గొట్టుకొని నిలబెట్టుకోవాల్సిందే- అది గస్తొస్తదంటే ఊరోల్లు పబ్బతులు బట్టుకొని కోతిమొక్కులు మొక్కుకుంట నిలబడి అదిపోయినంక కదులుతరు

గట్ల అంబోతు ఆడఆడలు దిరుగుతది. అక్కనుంచి సీదా దచ్చి నానికి ఠిరికి తుమ్మల బీళ్లు దాటుద్ది- తుమ్మల బీళ్లకావల ఎకురా అరెకురం భూములున్న బక్క రైతుల అరువాలు దాని కండ్లబడ్తయి. తుమ్మలబీళ్లెనుంచి సీదా ఎవని పెరట్లనో జొత్తది.

మంచెల మీద పోరగండ్లు లబ్బర లిబ్బర మొత్తుకుంట పీపాలు, రేకుడబ్బాలు కొడుతరు.... రైతులు కాళ్లవనుకంగ ఎటూదోసక ఆగమాగమురుకుతరు.... ఎవడో పడుసోడు కండ్లకు నెత్తురురాంగ ముల్లుగర్రె బట్టుకొని ఉరికత్తడు అంబోతు నెత్తురుబొట్లోలె నీల్లుగట్టుకొని పెంచిన మక్కకర్రలు పడుగ్గు పడుగ్గునిరుగంగ పెరట్ల ఉరుకులు పరుగులు బెడ్తది- కొమ్ములతోని సిమ్ముతది- పీసుల పీకిపారేత్తది.... పడుసోని ముల్లుగర్ర గాలిలకులేత్తది. ఆనయ్య పడుకుంట లేసుకుంట ఉరికత్తడు.... సేతులకట్టె గుంజుకుంటడు.

"రాయేశ్వరసామి గంపంత కన్నుబెట్టుకొని ఏడున్నవో బాంచెన్- ఏం మొక్కులు తక్కువ జేసిన బాంచెన్....'' ముసలోడు గజగజ వనుక్కుంట మొక్కుతడు

తన్నుకపోతుంటె రోజుకొకని ఈపుమీన అట్టలుదేల్తాంటె- కడుపుకు జాలనోల్లు, తన్నులు గుద్దులు దిన్నోల్లు, దండుగలు, ఎట్టీలు జేసినోల్లు సాటుమాటుకు గుసగుసలాడిండ్లు- మంచెలమీద పదాలు మొదలైనయ్. సెలుకలకాడ సేండ్లకాడ పదాలు జోరయినయి సిటుక్కున సీకటయ్యెం దంటె ఊళ్లున్న పడుసు పోరగండ్లు గుజులు కట్టెటోల్లు- దప్పులుగొట్టె టోల్లు, పంచాల పెద్దులు జమిడికెసెటోడు. సాకలి మల్లిగాడు సుతిపట్టె టోడు.... అగ్గిగట్ల రాజుకుంటంది.

గది సూసిన సాడిగొట్టోల్లకు నిప్పుసంగతి ఎరికగాలె- పాటలు పాడ్తె బా.గోతమేత్తరు గావచ్చుననుకున్నరు. ఆటలాడ్తె సిరుతల రామండె మేత్తరు గావచ్చుననుకున్నరు.

ఓనాడు....

సాకలి సెందురుగాడు ఏదో ఖ్యాలిలుండి దొరనెత్తిమీన సలసల మసిలే ఉడుకునీల్లు గుమ్మరిచ్చిండు. దొర పెయిమీన బొగ్గలు బొడిసినయ్- సెందురుగాని ఈపుమీన గుబ్బలు దేలినయ్— గుబ్బలు సూపుకొని సెందురుగాడు అందరి ముంగట ఏడ్సిండు. అక్కడునోల్లంత ఏడ్సిండ్లు— ఏంజెయ్యాల్నో ఎవలకు తోసలే- ఏంజెయ్యకుంటనే పది దినాలు గడిసిపోయినయ్.

అంతట్లకే ఆనకాలమచ్చింది- గడియ పుర్సతులేకుంటపోయింది.

గంతట్లకే సర్కారోల్లు మోటర్లచ్చి మాదుగులకు ఇండ్ల జాగా లిత్తమన్నరు. దొర ఊరు బందుకున్న ఎంకటి రెండెరాకుల పెరడి సూపెట్టిండు— సర్కారోల్లు మల్లచ్చి ఎంకటి లబలబ మొత్తుకోంగ ఇండ్లజాగల పట్టాలు పంచిపెట్టినమన్నరు.

లచ్చన్న గ నాత్రి అందరిని కుప్పేసి అయిదు నూర్లెకురాల

